ఘనంగా డాక్టర్ సిఆర్ రెడ్డి 75వ వర్ధంతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రముఖ సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ చిత్తూరు కట్టమంచి రామలింగారెడ్డి (సిఆర్ రెడ్డి) 75వ వర్ధంతిని చిత్తూరు నగరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సిఆర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎంవి శ్రీధర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక బివి.రెడ్డి కాలనీలోని సిఆర్ రెడ్డి సమాధికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కలెక్టర్ బంగ్లాకు ఎదురుగా ఉన్న డాక్టర్ సిఆర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ సిఆర్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, పలువురు కవులు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

కవర్లలో మామిడి పండ్లు..

- పెట్టుబడి తక్కువ..ఫలితం ఎక్కువ
- రైతులకు రెట్టింపు ఆదాయం
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి- యాదమరి: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి సాగు గణనీయంగా విస్తరిస్తోంది. ఉద్యాన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలకు రైతాంగం సద్వినియోగం చేసుకుంటుంది. ఇక్కడ పండించిన మధుర ఫలాలను దేశవిదేశాలకు ఎగుమతి చేస్తుంది. ఈ క్రమంలో ప్రభుత్వం సైతం మామిడి రైతులకు పూర్తిస్థాయిలో సహకరిస్తుంది. మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే ఆశించిన ఫలితం రైతులకు గిట్టుబాటు అవుతుందని చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లక్షా 50 వేల హెక్టార్లో మామిడి పంట సాగులో ఉంది. సుమారు 88వేల మంది రైతులు మామిడి పంటపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. మామిడి పంటలలో క్రిమికీటకాలకు, ఎండలకు, వడగండ్ల వానలకు కాయలకు అధిక దిగుబడి రావడానికి మామిడి పంట నాణ్యతకు కవర్లు వాడటం ద్వారా రైతు తక్కువ ఖర్చుతో ఆదాయం రెడ్డింతలు పొందవచ్చని చెబుతున్నారు. చిత్తూరు జిల్లాలో టేబుల్ రకాలైన మామిడి బెనిష, హిమా పసందు, ఖాదరు, మల్లిక మామిడి పంటలకు కవర్లు ఉపయోగించినట్లయితే అధిక దిగుబడి పొందవచ్చును.

కవర్ల వలన లాభాలు..

మామిడికాయలకు కవర్లు తొడగటం వల్ల కాయలు 30శాతం వరకు రాలవు. మామిడికాయపై పండు ఈగ కాటును నివారించవచ్చు. ఎండబొబ్బ పడదు. పక్షుల నుండి కాయ డ్యామేజ్ కాదు. కాయలు సైజు వృద్ధి చెందుతుంది. మామిడికాయ పూర్తిగా పసుపు రంగు వస్తుంది. దీంతో మంచి రేటు పలుకుతుంది. మామిడి పంటకు ఈ కవర్లు కట్టడం వలన పంట నాణ్యత ఉండడంతో సాధారణ ధర కన్నా రెండింతలు ధర రెట్టింపు అవుతుంది. రైతు తక్కువ ఖర్చుతోనే ఎక్కువ దిగుబడి సాధించేందుకు వీలుంటుంది. ఆధునిక పద్ధతుల ద్వారా మామిడి పంటకు సస్యరక్షణ చర్యలు చేపడితే ప్రతి రైతు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుంటే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చును అని తెలిపారు.

రెండు సంవత్సరాల క్రితం బెనిష మామిడిపంట పండు ఈగలు తాకిడికి టన్ను రూ.5వేలు నుంచి 7వేలు మాత్రమే పెరిగింది. అదే సంవత్సరం మామిడి పంటకు కవర్లతో సస్యరక్షణ చర్యలు చేపట్టిన రైతులు బెనిష మామిడి పంటను టన్ను రూ.50 వేల నుంచి 70 వేలకు అమ్మి అధిక ఆదాయం పొందారు. ఈ కవర్లు వాడటం వలన మామిడి పంట ఎక్కువ రోజులు తోటలోనే మన్నికగా ఉండే అవకాశం ఉంది. ఇలాంటి కాయలను ఎగుమతి చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ గిట్టుబాటు అయ్యే అవకాశం ఉంది.

గత సంవత్సరంలో కవర్లు కట్టి పండించిన నాణ్యమైన మామిడి పండ్లు

ప్రభుత్వ రాయితీతో మామిడి కవర్లు

- మధుసూదన్ రెడ్డి, చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి

ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీ ధరలతో ఒక హెక్టారుకు 10వేల కవర్లు, ఒక ఎకరంకు 4వేల కవర్లు అందిస్తోంది. ఒక్కోక రైతుకు రెండున్న ఎకరాలకు కవర్లను ప్రభుత్వం అందిస్తోంది. అది కూడా ఒక్కో కవరు రూ.1.90పైసలు కాగా సబ్సిడీ 90 పైసలు పోను ఒక రూపాయికే ఒక కవరు అందిస్తోంది. మామిడి సాగు చేస్తున్న రైతులు కవర్లను పొందడానికి మీ సమీపంలోని రైతు భరోసా కేంద్రాల్లో పాసు బుక్కు, ఆధార్ కార్డు తీసుకెళ్లి ఉద్యాన శాఖ అధికారులను సంప్రదించాలి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడి, ఆదాయం పొందాలి.

పిజిఆర్ఎస్‌కు 220 అర్జీలు

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ మోహన్ కుమార్, చిత్తూరు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు అనుపమ, విజయలక్ష్మి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పనిచేయాలని, ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. మొత్తం 220 అర్జీలు స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 190, పంచాయతీ రాజ్ 2, పోలీస్ శాఖ 4, డిఆర్‌డిఏ 16, డిఎంఅండ్ హెచ్ఓ 1, డిసిహెచ్ఎస్ 1, ఎల్‌డిఎం 1, మున్సిపల్ కమిషనర్ చిత్తూరు 2, గృహ నిర్మాణ సంస్థ 3 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓలకు వినతులను అందజేశారు.

అలసత్వం చేయకండి :ఎస్పీ

సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 36 ఫిర్యాదులను జిల్లా ఎస్‌పి మణికంఠ చందోలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్‌పి ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలని అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్‌పిని చిత్తూరు డీఎస్పీ టి.సాయినాథ్‌ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు అందగా కుటుంబ తగాదాలు 3, ఇంటి తగాదాలు 4, భర్త వేధింపులు 2, భూ తగాదాలు 15, డబ్బు తగాదాలు 6, చిన్నపాటి గొడవలు 3, దారి సమస్యలు 2, ఆస్తి తగాదాలు 1.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కమిషనర్

ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన జరగాలి

ప్రజాఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందే ఫిర్యాదులు, వినుతులపై సంబంధిత అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా నగర ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పలు ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల విషయమై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ 3, రెవెన్యూ 2, పబ్లిక్ హెల్త్ 1 చొప్పున మొత్తం ఆరు వినతులు అందాయి. ఈకార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ బిల్ ధర కంటే

ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు : జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వం నిర్దేశించిన సిలిండర్ ధర కంటే వినియోగదారుల నుండి ఎక్కువ వసూలు చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం జాయింట్ కలెక్టర్ సమావేశం హాల్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారి శంఖరన్‌తో కలసి జిల్లాలోని గ్యాస్ ఏజన్సీల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలకు భరోసా కల్పించే దిశగా ఉచిత గ్యాస్ సిలిండర్ (దీపం -2) పథకంను అమలు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిద్దేశించిన సిలిండర్ ధర కంటే వినియోగదారుల నుంచి ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో వినియోగదారుల నుండి బిల్ ధర కంటే ఎక్కువ వసూలు చేయకూడదని, కొందరు డెలివరీ బాయ్స్ ప్రభుత్వం నిద్దేశించిన బిల్ కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని వినియోగదారుల నుండి ఫిర్యాదులు రావడం జరిగిందని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ డీలర్లు గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్‌తో సమావేశాలు నిర్వహించి వారికి అధిక ధరలు వసూళ్లు చేయకూడదని ఆదేశాలు ఇవ్వాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యంకు సూచించారు. ఇప్పటికే కొన్ని గ్యాస్ ఏజెన్సీలపై వినియోగదారులు నుండి ఎక్కువగా ఫిర్యాదులు రావడం జరిగిందని వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని, వాటికి సంబంధించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. మళ్ళీ సిలిండర్‌పై ఎక్కువ ధర వసూళు చేస్తున్నారని వినియోగదారుల నుండి ఫిర్యాదులు వస్తే కఠినచర్యలతో పాటు గ్యాస్ఏజన్సీ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడిన డెలివరీ బాయ్స్‌ను ఏజెన్సీల నుండి తొలగించవలసినదిగా ఆదేశించారు. జిల్లాలోని వివిధ రకాల గ్యాస్ ఏజెన్సీల డీలర్లు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మురళీ మోహన్

ప్రజాశక్తి- యాదమరి: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామిని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సోమవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేశారు. అనంతరం, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ.1.35 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వసతి గృహాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సహకరించాలని, అదేవిధంగా పూతలపట్టు నియోజకవర్గంలో సాంఘీక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు.

వ్యవసాయ వనరుల సేవ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చిత్తూరు (యాదమరి): మండలంలోని ముత్తుకూరు యూనిట్ దిగువమసపల్లి పరిధిలోని తాటిమాకులపల్లి గ్రామంలో సదాశివం నాయుడు అనే రైతు ఏర్పాటు చేసినా ప్రకృతి వ్యవసాయ వనరుల సేవ కేంద్రంను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ సాగుకు కావలసిన కసాయలు, భూసార అభివృద్ధికి ఘన, ద్రవ అమృతాలు, పీఎండీస్ కిచెన్ గార్డెన్ విత్తనాలు కిట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి సారవంతమవుతుందని, సహజ సిద్ధమైన ప్రకృతి వ్యవసాయాన్ని పాటించి పెట్టుబడి ఖర్చు అధిక నికర ఆదాయం పొందవచ్చునని తెలిపారు. భూమిలో భూసారం పెంచవచ్చునని ప్రకృతి వ్యవసాయం ఒక ఉద్యమంగా చేయాలని మానవాళిని కాపాడుకోవాలని తెలిపారు. గురుప్రసాద్, సుధాకర్ సుబ్రమణ్యం, పద్మావతి, సదాశివం పాల్గొన్నారు.

108 ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కలెక్టర్ కి సిఐటియు వినతి

కలెక్టర్ వినతిపత్రం అందిస్తున్న సంఘం నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా 108 ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేసిన సందర్భంగా ప్రభుత్వం చర్చలు జరిపి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోమవారం కలెక్టర్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, యూనియన్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ 2024 నవంబర్ చర్చలు జరిపి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని వాటి అమలు కోసం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అత్యవసర ప్రమాదకర స్థితిలో ఉన్న వారిని తరలింపు విషయంలో గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది మంచిదే అయినప్పటికీ దీనికోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడం వలన 108 లక్ష్యం నెరవేరుతుంది. 108 వాహనాలు మండలానికి ఒకటి ఏర్పాటు చేయాలని విస్తరింప చేయాలనే ఉద్దేశంతో ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. వీరికి కేవలం సాలరీ మాత్రమే వస్తున్నదని వీరందరినీ ఆర్ఎఫ్‌పి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల సర్వీస్‌లో ఉన్న వారిని మూడు శ్లాబ్స్ ప్రకారం అయితే దానిపైన ఉన్నవారికి నాలుగవ శ్లాబ్ ఏర్పాటు చేసి వేతనాలు సౌకర్యాలు పెంచాలని కోరారు. ఆరోగ్య శాఖలో ఈఎంటి పోస్టులకు మినిట్స్‌లో ఇచ్చిన ప్రకారం వెయిటేజ్ మార్కులు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. 108లో పనిచేస్తున్న ఈఎంటి పైలెట్స్‌లకు అలవెన్సులో ఇన్సూరెన్స్‌లు, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్‌లు ఉన్నప్పటికీ ఆర్ఎఫ్‌పిలో కొనసాగించి చర్యలు తీసుకోవాలని అలాగే సహజ మరణం పొందిన వారికి పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామని రాత పూర్వకంగా హామీ ఇచ్చి వాటి గురించి పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 108 ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. మహిళ అధ్యక్షురాలు కోమల, ట్రెస్సురీ రసూల్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్మీ కంపోస్ట్ ద్వారా పంట దిగుబడిని పెంచండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): వర్మీ కంపోస్ట్ ద్వారా మట్టికి పోషకాలను అందించి, పంట దిగుబడిని పెంచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఘనవ్యర్థాలను పునర్వినియోగపరచడం, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వర్మీ కంపోస్ట్ స్టాల్‌ను జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారి సుధాకర్ రావు, డిపిఆర్‌సి జిల్లా కో ఆర్డినేటర్ షణ్ముఖ రావులతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ వినియోగం వల్ల రైతులకు మంచి లాభాలు ఉండటమే కాకుండా, పర్యావరణహితం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు స్వచ్ఛ భారత్ మిషన్ తోడ్పాటును అందించడంతో పాటు, వ్యవసాయంలో సేంద్రియ విధానాలను ప్రోత్సహించేందుకు తోడ్పడుతుందని అన్నారు. రైతులు, వ్యవసాయంతో మక్కువ ఉన్న వారు ప్రతి సోమవారం స్టాల్‌ను సందర్శించి, నాణ్యమైన వర్మీ కంపోస్ట్‌ను పొందవచ్చున్నారు. వర్మీ కంపోస్ట్ మట్టి పోషకాలను అందించడంతో పాటు, పంట దిగుబడిని పెంచడానికి ఉపయోగపడుతుందని తెలిపరు. గ్రామ పంచాయతీలోని గ్రీన్ అంబాసిడర్ ద్వారా ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి తీసుకుని షెడ్ బయట ఉన్న నాడేప్ తొట్టిలలో తడి చెత్తను లేయర్లుగా వేసి 50 రోజుల వరకు రోజు నీటితో తడుపుతూ బాగా కుళ్లి ఎరువు లాగా అయ్యే లాగా చేసి తర్వాత దానిని తీసి జల్లిడ పట్టి షెడ్ లోపల ఉన్న వర్మీ తొట్టెలో నింపి వానపాములను వదిలిన నెలరోజుల పాటు రోజు నీరు పట్టిన తర్వాత నాణ్యమైన వర్మీ కంపోస్టు రసాయన ఎరువులపై ఆధారపడకుండా సహజసిద్ధమైన సాగుకు దోహదపడుతుందని తెలిపారు. వర్మీ కంపోస్ట్ కేజీ పది రూపాయల లెక్కన అందించడం జరుగుతుందని ఒక కేజీ, రెండు కేజీలు, 5 కేజీల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

పంటలపై ఏనుగుల దాడి

రూ.80 వేలకు పైగా నష్టం

టమోటా బీర పంటలపై ఏనుగుల దాడి

ప్రజాశక్తి- సోమల: మండలంలోని అన్నెమ్మగారిపల్లి పంచాయతీకి చెందిన మల్లెల వెంకటరమణ అనే రైతు తనకున్న కొద్దిపాటి పొలంలో టమోటా, బీర పంటలను సాగు చేశారు. ఆదివారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో ఏనుగుల మంద టమోటా, బీర పొలాలపై దాడి చేసి పంటలను తొక్కి వేసి టమోటా బీర మొక్కలకు ఊతంగా నిలిపిన కర్రలను విరిచి వేసి నష్టం కలిగించాయని, సుమారు 80,000 నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. అటవీ సమీప పంచాయతీ కావడం నిత్యం ఏనుగుల బెడద కారణంగా ఈ ప్రాంతంలో రైతులు వ్యవసాయం చేయాలంటేనే వెనకడుగు వేస్తున్నారు. అప్పులు చేసి పంటలు పండించడం, తీరా ఏ సమయంలో ఎప్పుడు వచ్చి ఏనుగులు పంటలు నాశనం చేస్తాయో తెలియని పరిస్థితి ఏర్పడడంతో ఇప్పటికే కొన్ని వందల ఎకరాలలో పంటలను సాగు చేయడమే రైతులు నిలిపివేశారు. పంట పొలాలపై దాడి చేసిన సమయంలో డ్రిప్ పైపులు బోర్ పైపులు విరిచి వేయడం తొక్కివేయడంతో అటు పంట నష్టంతో పాటు పరికరాల నష్టం కూడా జరిగి తాము తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అటవీశాఖ వారు ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ ప్రాంతంలో ఏనుగుల బెడద లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

పులిచెర్లలో పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు

రొంపిచర్ల : పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి గ్రామపంచాయతీ దిగువమూర్తివారిపల్లె పరిధిలో ఆదివారం రాత్రి ఏనుగుల గుంపు రైతుల పంటలను ధ్వంసం చేశాయి. మామిడి చెట్లు, అరటి చెట్లు, కొబ్బరి, వరి పంటలను తిని తొక్కి ధ్వంసం చేశాయని రైతులు తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, అటవీ శాఖ సిబ్బంది ధ్వంసమైన పంటలను పరిశీలించారు.

ధ్వంసమైన పంటను పరిశీలిస్తున్న ఫారెస్టు అధికారులు

1న జిల్లాలో సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- జిడి నెల్లూరు: జీడీ నెల్లూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం హెలిపాడ్, సభ ఏర్పాటుకు సోమవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్థలపరిశీలన చేశారు. గంగాధర్ నెల్లూరులో మార్చి 1వ తేదీ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం హెలిపాడ్, సభ నిర్వహణకు స్థలపరిశీలన, పెన్షన్ పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక, చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో జీడి నెల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై డిఆర్‌డిఎ పీడీ శ్రీదేవి చర్యలు చేపట్టాలని, హెలిపాడ్‌లో ఏర్పాట్లును ఆర్ అండ్ బి అధికారులు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పారా స్పోర్ట్స్ క్రీడాకారులకు వీల్ చైర్లు

వీల్‌చైర్స్ అందిస్తున్న జెసి విద్యాధరి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా సచివాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ విభిన్న ప్రతిభావంతులైన కవిత, అయ్యన్నార్, గణేష్ రాష్ట్ర క్రీడాకారులకు వీల్ చైర్లను అందజేశారు. పారా స్పోర్ట్స్ స్టేట్ లెవెల్ అసోసియేషన్ వారు నిర్వహించిన పోటీలలో బహుమతులు సాధించిన దివ్యాంగులకు ఈనెల 22న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులు వీల్ చైర్లు అందజేయాలని కలెక్టర్‌ను కోరగా వీల్ చైర్స్‌ను అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వారి నిధుల నుండి కొనుగోలు చేసిన వీల్ చైర్స్‌ను జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా విభిన్న ప్రతిభావంతులకు అందించడం జరిగింది.

ప్రభుత్వ పింఛనుదారులు

28 లోపు ధ్రువపత్రాలను సమర్పించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ పింఛనుదారులు ప్రతి సంవత్సరం అందించే జీవన ధ్రువపత్రంను 2025కు సంబంధించి ఈనెల 28వ తేదీ లోపు సమర్పించాలని జిల్లా ఖజానా శాఖాధికారి ఎం.రామచంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి మొత్తం 13,863 మంది పింఛనుదారులకు గాను 10,793 మంది మాత్రమే పింఛను జీవన ధ్రువపత్రాలు సమర్పించి ఉన్నారని, మిగిలిన 2,890 మంది పింఛనుదారులు ఇంకా పింఛను జీవన ధ్రువపత్రంకు సంబంధిత ఖజానా కార్యాలయంలో సమర్పించవలసి ఉందన్నారు. ధ్రువపత్రం సమర్పించని పింఛనుదారులు వెంటనే ఆన్‌లైన్ ద్వారా సంబంధిత ఖజానా కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుందని, లేకపోతే మార్చి నెలకు సంబంధిచిన పింఛను మంజూరులో జాప్యం జరగుతుందని ఈ విషయాన్ని గమనించాలని జిల్లా ఖజానా శాఖాధికారి తెలిపారు.

ఆశలు చిగురించేనా?

- ఏపుగా మామిడి పూత
- గిట్టుబాటు ధర లభించేనా..
- వేయికళ్లతో రైతుల నిరీక్షణ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది మామిడి తోటల రైతులు పూత బాగా రావడంతో పంట బాగా వస్తుందేమోనని ఆశతో ఎదురుచూస్తున్నారు. గత ఏడాది కంటే ఈసారి మామిడి దిగుబడి బాగా వస్తుందని దానికి తగిన విధంగా రేట్లు కూడా ఆశాజనకంగా ఉంటుందని తాము చేసిన పెట్టుబడికి ఎలాంటి ఢోకా లేదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ ధీమాతోనే ఈసారి మామిడి పూత దశ నుంచే నే మందుల పిచికారిపై తగిన శ్రద్ధలు తీసుకొని ఎక్కువ ఖర్చైనా మంచి మందులు స్ప్రే చేస్తున్నారు. తమ ఆశలు ఫలించి అధిక దిగుబడి వచ్చి లాభాలు బాగా వస్తాయని వేయి కళ్లతో రైతులు ఎదురుచూస్తున్నారు.

ఏపుగా మామిడి పూత

పలమనేరు మండలంలో ఈ ఏడాది సుమారు 400 ఎకరాల్లో మామిడి వుంది. 750 నుండి 800 మంది మామిడి రైతులు వున్నారు. వీరిలో అర్ధ ఎకరం నుంచి ఎకరం, ఐదు ఎకరాలు, ఇంకా పైగా వున్న రైతులు వున్నారు. ఈ ఏడాది మామిడి చెట్లతో పూత అధికంగా వుండడంతో రైతులు ఎన్నో ఆశలతో మంచి లాభాలు వచ్చే అవకాశం వుందని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. పూత దశ నుండే వివిధ రకాల మందులు పిచికారి చేసి తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

గిట్టుబాటు ధర లభించేనా?

పూత దశ సవ్యంగా సాగి పిందెలు వచ్చి కాయలుగా మారి పరిస్థితి అనుకూలంగా వుండి అధికంగా కాయలు వస్తే లాభాలు వస్తాయని రైతులు భావిస్తున్నారు. ప్రస్తుతం మామిడి చెట్లలో పూత ఎక్కువ ఉన్నా వేసవికి మామిడి పిందెలు రాలి పోతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండేళ్లుగా మామిడి దిగుబడి తక్కువైనా రేట్లు మాత్రం అంతంత మాత్రమే దక్కిందని, మామిడి చెట్లను అతి కష్టంపై ఎక్కువ పెట్టుబడితో పెంచుతున్నామని కోత కొచ్చిన పంటను మార్కెట్‌కు తీసుకెళితే దళారుల దోపిడీ అధికంగా వుందని వాపోయారు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి రైతుల నుండి మామిడి కాయలను తక్కువ ధరలకు తీసుకుని వాటిలో గ్రేడింగులుగా విభజించి అధిక రేట్లుకు అమ్ముకుని అధిక లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. వారి ఆగడాలు గురించి గత ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గిట్టుబాటు ధర అందడం కష్టమేమోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి

వేసవి కాలంలో వ్యవసాయ బోర్లలో నీటి శాతం తక్కువ కావడం వల్ల ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి మామిడి చెట్లను పెంచుతున్నామని తెలిపారు. నాటి నుండి నేటి వరకు గడిచిన ప్రభుత్వాలు మామిడి రైతులను ఆదుకుంటామని చెబుతున్నారే గాని ఇంతవరకు మామిడి రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. సరుకు కొన్న వ్యాపారి బాగుంటాడు.. చివరకు చెట్టును పెంచిన రైతు మాత్రం కడుపు మండి ఆఖరుకు దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. ప్రస్తుతం అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం స్పందించి మామిడి రైతులకు సబ్సిడీతో మామిడి మొక్కలు, ఎరువులు, మందులు సబ్సిడీ లోన్లు, వేసవిలో మామిడి తోటలకు ఉచితంగా నీరు అందించే కార్యక్రమం చేపట్టి ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు. ఈ పరిస్థితుల్లో వాతారణ పరిస్థితులు అనుకూలించి పూత, కాయల్లో నష్టం లేకుండా పంట చేతికి వస్తే రైతుకు మంచి ఆదాయం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

చెట్లలో ఏపుగా వున్న మామిడి పూత

ఎండ ఎక్కువ వల్లే పూత

నాకు దాదాపు పది ఎకరాల మామిడి తోట వుంది. మామిడి తోట అంటే నాకు ఎంతో ప్రాణం.. రేయింబవళ్ళ మామిడి తోట కోసం కృషి చేస్తున్నాను..ఈసారి పూత ఆశాజనకంగా వుంది. మంచి దిగుబడి తగిన ఆదాయం వస్తుందని ఆశిస్తున్నా..మామిడి తోటలు గత రెండేళ్ల కన్నా ఈ సారి ఆలస్యమైనా తోతాపురి మామిడి తోటలు కొంత వరకు పూత బాగానే వుంది. బంగినపల్లి మామిడి తోటలు కొంత ఆలస్యంగా వస్తుంది..కానీ గత రెండేళ్ల కన్నా ఈ సారి పూత ఆశాజనకంగా వుంది. ఇకపై ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా మామిడి పిందెలు రాలిపోయి ఎంతవరకు నిలుస్తుందో వేచి చూడాలి..

- ఉమాపతినాయుడు, ముసలిమడుగు, పలమనేరు మండలం.

మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం కాఫీ బోర్డు లాగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేస్తే రైతులకు నష్టం లేకుండా గిట్టుబాటు ధర లబిస్తుంది. పలమనేరు రూరల్ మండలం నల్లగాంపల్లిలో 30 ఎకరా లలో మామిడి తోటను సాగు చేస్తున్నాను..ఈ సంవత్సరం మామిడి పూత బాగా విరగ బూసింది.. గాలి, వాన లేకుండా ఉంటే, మంచి దిగుబడి వస్తుంది..ప్రభుత్వం కాఫీ బోర్డు లాగా మ్యాంగో బోర్డును ఏర్పాటు చేస్తే వ్యాపారస్తులు సిండికేట్ అయి రైతు నష్టపోయే అవకాశం లేకుండా ఉంటుంది.

- దొరస్వామి నాయుడు, నలగాంపల్లి.

'స్వచ్ఛ ఆంధ్ర'కు కృషి చేద్దాం : ఈవోఆర్‌డి

ప్రజాశక్తి-చౌడేపల్లి: స్వచ్ఛ ఆంధ్ర కు కృషి చేద్దామని ఈవోఆర్‌డి కృష్ణవేణి పేర్కొన్నారు. మండలంలోని దిగువపల్లి పంచాయతీ గ్రామాల్లో ఇంటింట చెత్త సేకరణను సోమవారం ప్రారంభిం చారు. మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీలలోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంట చెత్త సేకరణ ద్వారా ఊరంతా పరిశుభ్రంగా ఉంటుందని తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో అంటు వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్రకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

ఉపాధి హామీ బహిరంగ సభ వాయిదా

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల ఎంపీడీవో కార్యాలయ సమీపంలో సోమవారం నిర్వహించ తలపెట్టిన ఉపాధి హామీ బహిరంగ సభ అనివార్య కారణాలవల్ల వాయిదా పడిందని తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలుపుతామని ఏపీవో దినకర్ బాబు తెలిపారు. 1-4-2023 నుండి 31- 3-2024 మధ్య మండలంలో జాతీయ ఉపాధి హామీ సమన్వయం ద్వారా పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఎస్ఎస్ఏ, హౌసింగ్‌ల పై జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామసభలు నిర్వహించామని, సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించాల్సిన బహిరంగ సభను వాయిదా వేశామని తెలిపారు.

ఫిర్యాదుల పరిష్కార వేదికను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను మండలంలోని రైతులు, గ్రామస్తులను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు లోకనాథ పిళ్లై కోరారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో మొత్తం 20 అర్జీలు వచ్చాయని అందులో 15 సమస్యలు పట్టాదారు పాసు పుస్తకానికి 2, దారి సమస్యల పరిష్కారానికి 2, భూమి సర్వేకు 1, ఆటస్థలం మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అందులో ఐదు సమస్యలు అక్కడే పరిష్కరించామని మిగిలిన సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ గంగమ్మకు హుండీ ఆదాయాన్ని సోమవారొ లెక్కించామని హుండీ ద్వారా 59,31,902 రూపాయలు ఆదాయం వచ్చిందని ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. సోమవారం కొండపై 44 రోజులకు హుండీ ద్వారా వచ్చిన ఆదాయంలో నగదుతో పాటు 51 గ్రాముల బంగారం, 540 గ్రాముల వెండి వచ్చిందన్నారు. విదేశీ కరెన్సీ సైతం భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్, ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

మందుబాబుల ఆగడాలను నిరోధించాలి

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ సమీపంలోని భవాని నగంలో మందుబాబుల ఆగడాలను నిరోధించాలని ఎక్సైజ్ అధికారులకు చౌడేపల్లి తహశీల్దారు హనుమంతు సూచించారు. అక్రమ మద్యం విక్రయించే మహిళలను బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులతో ఆయన మాట్లాడుతూ బోయకొండ భవాని నగర్ లో మద్యం తాగి రోడ్లకు అడ్డంగా వస్తున్నారని వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఎక్సైజ్ శాఖ పోలీసులు పాల్గొన్నారు.

బిసిఎల్ఎస్ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : అత్యవసర పరిస్థులలో గుండెకు సంబంధించిన ఇబ్బందులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కల్గినపుడు ప్రథమ చికిత్స చేసేవిధానాన్నే బిసిఎల్ఎస్ అంటారని కుప్పం పి ఈ ఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ ఆర్ కృష్ణారావు తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి బి సి ఎల్ ఎస్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. బీఎస్సీ నర్సింగ్ ఇంటర్న్ విద్యార్థులకు అవగాహనా కల్పించడానికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు అభిరామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెం ట్ డాక్టరు సుబ్రహ్మణ్యం, డాక్టరు ఎస్ఎస్సి చక్ర రావు, ఐఆర్‌సిఎఫ్ ఛైర్మన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని చింత కుప్పం, పిఎంకె తాండ గ్రామాలకు చెందిన హేమాద్రి, వెంకటేష్ నాయక్ లు అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నేతలు సోమవారం వారి భౌతిక కాయలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి తరపున ఇరు కుటుంబాలకు 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రామలింగారెడ్డి, గజేంద్ర, కామరాజు, వెంకటరమణ, నవీన్, జ్ఞాన శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రాణం తీసిన జల్లికట్టు

ప్రజాశక్తి-కుప్పం రూరల్ : కుప్పం మండలం పరిధిలో జల్లికట్టు పేరుతో ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నారు. లక్షలలో నగదు బహుమానాలు అందిస్తామని ఆశ చూపుతూ, వేలల్లో ప్రవేశ రుసుము చెల్లించాలని, పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పరుగులు తీస్తున్న ఎద్దులను కట్టడి చేయడానికి యువకులు ప్రయత్నించే సమయంలో ప్రమాదాలు సైతం చోటు చేసు కుంటున్నాయి. ఆదివారం మండల పరిధిలోని మల్లానూరు గ్రామంలో సైతం ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జరిగిన ప్రమాదంలో పలువురు గాయాల పాలైనట్టు స్థానికులు తెలిపారు. అయితే గాయాల పాలైన వారిలో అడవిభూదుగురు గ్రామానికి చెందిన కరుణాకరన్ మృత్యు వాత పడ్డట్టు వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. కరుణాకరన్ మృతితో గ్రామం శోకసంద్రమైంది.

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా : ప్రిన్సిపల్

ప్రజాశక్తి -కుప్పం రూరల్ : కుప్పం మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ నందు కుట్లు, అల్లికలు శిక్షకురాలుగా పనిచేస్తున్న కల్పన ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. పాఠశాల ఉన్నతాధికారుల అవమానకర మాటలు భరించలేకే మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డట్లు బాధితురాలు తెలిపారు. ఈ విషయమై సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో కేజీబీవీ ఉద్యోగిణి ఆత్మహత్యాయత్నం అన్న పేరుతో కథనం ప్రచురింపబడింది. ఈ విషయమై స్పందించిన కేజీబీవీ ప్రిన్సిపల్ విజయలక్ష్మి వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం సాయంత్రం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన కల్పన అనే ఉద్యోగి తమ పాఠశాలలో గత పది సంవత్సరాలుగా కుట్లు, అల్లికలు శిక్షకురాలిగా పనిచేస్తున్న విషయం నిజమేనన్నారు. అయితే తన విధి నిర్వహణలో లోపాలు ఉన్నాయని, తోటి ఉద్యోగులతో పాటు పాఠశాల విద్యార్థినులతో ఆమె దురుసుగా ప్రవర్తించే వారిని తెలిపారు. తన ప్రవర్తన పట్ల అసహనం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉద్యోగులు, విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు సైతం అనేకమార్లు తనకు మౌఖికంగా ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ గా తను స్పందిస్తూ, కుట్లు, అల్లికలు శిక్షకురాలిగా తన పని మాత్రమే చేయాలని, తోటి ఉద్యోగుల పట్ల గౌరవంగా ప్రవర్తిస్తూ విద్యార్థినుల పట్ల ప్రేమగా, బాధ్యతాయుతంగా ఉండాలని చెప్పిన మాట నిజమేనన్నారు. విధి నిర్వహణలో సక్రమంగా లేకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపానని, అందుకే తనను బెదిరిస్తూ ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు

- డికె చంద్రశేఖర్ నాయుడు

ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం పెద్ద గొల్లపల్లి పంచాయతీ శ్రీ గంగాధేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్క రించు కుని ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యా లు ఏర్పాటు చేశామని గ్రామ పెద్ద డీకే చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ గంగాధేశ్వర స్వామి ఆలయంలో మహాశివ రాత్రి ఘనంగా నిర్వహిస్తామని బుధవారం అభిషేకాలు, అన్నదానాలు, రాత్రి పౌరాణిక నాటకాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మూడు రాష్ట్రాల కూడలిలో నెలకొన్న ఈ ఆలయం ఎంతో చరిత్ర కలిగిందని తెలిపారు. అటు కర్నాటక, ఇటు తమిళనాడు ప్రాంతమైన ఆంధ్ర రాష్ట్రంలో వున్న ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు.

ముగిసిన ఇంటర్వ్యూలు: ఎంపీడీవో

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ఎంపీడీవో కార్యాలయంలో సబ్సిడీ, బ్యాంకు లోనుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బ్యాంకు అధికారుల ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూలు ముగిసిందని ఎస్ఆర్ పురం ఎంపీడీవో మోహన మురళి సోమవారం పేర్కొన్నారు. బిసి , ఈ బీసీ , కాపు , రెడ్డి, కమ్మ , వైశ్య , బ్రాహ్మణ, క్షత్రియ, మేదర, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్‌లో స్వయం ఉపాధి కింద సబ్సిడీ బ్యాంకు లోను దరఖాస్తులు 378 మంది చేసుకున్నారని, వారిలో 274 మంది హాజరు రయ్యారని 104 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకులు అధికారులతో పాటు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇబిసి ఇంటర్వ్యూలకు 519 మంది

ప్రజాశక్తి - పలమనేరు: పలమనేరు మున్సిపాల్టీలో సోమవారం నిర్వహించిన బిసి , ఇబీసీ స్వయం ఉపాధి సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూ లకు 519 మంది హాజరయ్యారు. బిసి కార్పొరేషన్ సూచనల మేరకు పలమనేరు మునిసిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత బ్యాంకుల వారు ఇంటర్వ్యూలు, వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు. మొత్తం 714 కాగా వారిలో 519 మంది హాజరు అయినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు.

రొంపిచర్ల : పులిచెర్ల మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పులిచెర్ల మండలానికి సంబంధించి 80 కార్పొరేషన్ యూనిట్లు మాత్రమే మంజూర య్యాయి. 500 మంది పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులతో మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి తో పాటుగా స్థానిక బ్యాంకు మేనేజర్లు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: బిసి కార్పొరేషన్ ద్వారా వివిధ కార్పొరేషన్ లకు సంబంధించి స్వయం సహాయక రుణాలకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ తోపాటు వివిధ కార్పొరేషన్లకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించారు. బైరెడ్డిపల్లి ఇండియన్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, తీర్థం, కొలమాసనపల్లె గ్రామీణ బ్యాంకుల ద్వారా వీరికి ప్రభుత్వం రుణాలు అందించనుంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, బ్యాంక్ మేనేజర్ లు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ పౌండేషన్ సేవలు ఎనలేనివి

ప్రజాశక్తి - కార్వేటినగరం: జై భీమ్ పౌండేషన్ సేవలు ఎనలేనివని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ అన్నారు. సోమవారం ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జై భీమ్ పౌండేషన్ అధ్యక్షుడు రాజుకుమార్, ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు ఆధ్వర్యంలో బెస్టాప్ లక్ కిట్‌ను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు పౌండేషన్ తరుపున పరీక్షా సామగ్రిని అందించి పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బై భీమ్ ఫౌండేషన్ ఆధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు జీవితానికి ఒక మైలు రాయి వంటిదన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి 2 మనోజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు దాతల సేవలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా అంబేద్కర్ సంఘం నాయకులు విశ్రాంతి ఉపాధ్యాయులు గుర్రప్ప మాట్లాడుతూ విద్యార్థులకు పదో తరగతి పరీక్షలపై సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జై బీమ్ ఫౌండేషన్ సభ్యులునరేష్, చిరంజీవి, ఉపాధ్యాయులు కిరణ్, దొరబాబు, వెంకటేష్ వేణుగోపాల్ పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందిస్తున్న దాతలు

వ్యవసాయ భూములు ఆక్రమించారు..

- రక్షించాలని కలెక్టర్‌కు యానాదుల వినతి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : తమ వ్యవసాయ భూములు ఆక్రమిస్తు న్నారని, ఇళ్లు ఖాళీ చేయాలని దౌర్జన్యం చేస్తున్నారని వెంటనే తమ సస్యను పరిష్కరించాలని గిరిజనులు కలెక్టర్ సుమిత్‌కుమార్, జెసి విద్యాధరికి వినతిపత్రం అందించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా తవణంపల్లి, చౌడేపల్లి, గుడిపాల, బంగారు పాళ్యం మండలాలకు చెందిన గిరిజనులు, ప్రభుత్వ గృహాల కు మంజూరు చేసిన ఇళ్ల స్థలం ఆక్రమణ, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు, సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములు అక్రమించు కున్నారని, ఎస్టీ కాలనీకి విద్యుత్ పోల్స్ ఏర్పాటు కోరుతూ అర్జీలు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు గిరిజనులు అందించారు. తవణంపల్లి మండలం, కృష్ణపురం, ఎస్టీ కాలనీకి చెందిన సుమారు 30 వ ం ౦ ది యానాదు లు తమ తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూములను అటవీశాఖ అధికారులు వచ్చి ఇబ్బం దు లు పెట్టుతున్నారని ఎస్టీ కాలనీకి కృష్ణపురం ఎస్టీకాలనికి చెందిన మురళి, జ్యోతి, అంజమ్మ, రాణెమ్మ, రెడ్డెమ్మ, మోగిలేశ్వరి తెలిపారు. చౌడేపల్లి మండలం, దిగువపల్లి మొట్లపల్లి యానాది ఇళ్లకు చెందిన యానాదులు దిగువపల్లి రెవెన్యూ గ్రామ సర్వే నెం.193/5,193/6 సర్వే నెంబరులో 7 ఎకరాలు డికెటి భూమిని చదును చేసుకొని వ్యవసాయం చేసుకుంటూ అందులో గత 5 సంవత్సరాల క్రితం మామిడి చెట్లు పెట్టుకున్నారు. ఇటీవల పెత్తందారులు తమపై పోలీసు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టుతున్నారుని, అ భూముల పై కోర్టు లో కేసు ఫైల్ చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆరోపించారు.

క్రీడా సామర్థ్యం పెంపొందించుకోవాలి

విద్యార్థులకు ఎంఈవోల ఉద్బోధ

ప్రజాశక్తి - కార్వేటినగరం : విద్యార్థులు చిన్నతనం నుండే విద్యతో పాటు క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని కార్వేటినగరం మండల ఎంఈవోలు ఎం విజయకుమార్, పి మనోజ్ కుమార్ ఉద్బోధించారు. స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాంపస్‌లో స్పోర్ట్స్ మీట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచిన్ టెండూల్కర్, హుస్సేన్ బోల్టులు పెద్ద చదువులు లేక పోయినా క్రికెట్, పరుగు పందెంలో రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగారన్నారు. మానసిక వినోదం, ఉల్లాసం, ఉత్సాహం, శారీరక పటిమ క్రీడల ద్వారా వృద్ధి చెందు తుందన్నారు. అంతకు ముందు ఎంఈవోలకు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కబడ్డీ, క్రికెట్ పోటీలు ప్రారంభించారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో మందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎన్ విద్యా సంస్థల డైరెక్టర్లు ఏ దిలీప్ కుమార్, వెంకటేష్, ధనంజయ రెడ్డి, పురుషోత్తం, రమణ, కళాశాల ప్రిన్సిపల్ కిషోర్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ఆర్ మహేశ్వర రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమున, ఏవో నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో విజయకుమార్

ఘనంగా విద్యార్థుల వీడ్కోలు సమావేశం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కమ్మనపల్లి కేజీబీవీ, మోడల్ స్కూలులో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సోమవారం వీడ్కోలు ల్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బైరెడ్డిపల్లిలో ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ మనబడిలో చదవడం చాలా గర్వకారణంమని, ఇటు విద్యార్థులతో అటు ఉపాధ్యాయులతో సంవత్సరం పాటు స్నేహపూర్వకంగా మలుచుకుంటూ విద్య కొనసాగిస్తూ కాలం గడిపామని వీడ్కోలు సమావేశం అనేది ప్రతి సంవత్సరం పాఠశాలలో జరిగే ఆనవాయితీ అన్నారు. కానీ అలా ఉపాధ్యాయులను తోడుగా వున్న సోదరులను వదిలిపోవడం చాలా బాధ కలుగు తోందన్నారు. అందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడి సంతోషంగా గడపాలని విద్యార్థులకు సూచించారు. కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లల పాఠశాల వదిలిపోవడం తమకు చాలా బాధా కరం కానీ ముందుకు సాగాలంటే పాఠశాల వదిలి వెళ్లి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు. మన పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు రానున్న పరీక్షలు గుర్తుంచుకొని ఇంతవరకు చదివింది కాకుండా ఉన్న సమయంలో ఇంకా బాగా చదివి మార్కులు ఎక్కువ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప, బైరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ నజీబ్ జాన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, ఆయా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

చిన్నారుల్లో అభ్యసనా శక్తి పెంపుకే జ్ఞానజ్యోతి

ప్రజాశక్తి-చౌడేపల్లి: చిన్నారుల్లో అభ్యసనా శక్తి పెంపొందించేందుకే జ్ఞాన జ్యోతి ఉపయోగపడుతుందని ఎంఈఓలు కేశవరెడ్డి, తిరుమలలు పేర్కొన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మండల అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి ఆరు రోజుల శిక్షణలో భాగంగా ఐదవ రోజు పలు రకాల బొమ్మలు తయారీపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ విద్యాశాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో నూతన విద్యా విధానాలు, బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపరువైజర్లు సులోచన, రమాదేవి, ఆర్పీలు వీరకుమార్, మురళి, రవీంద్ర, సీఆర్పీలు రఘునాథ్, లావణ్య, మండల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఉత్సాహం నింపి వారిలో ఆలోచనలు రేకెత్తించే విధంగా పలు కృత్యాలు పాటలు ఆటలతో జీవనజ్యోతి శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఐసిడిఎస్ సూపరువైజర్ హరిత అన్నారు. మండల కేంద్రమైన సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న జీవనజ్యోతి అంగన్వాడి కార్యకర్తల శిక్షణ మంగళవారం ముగియనుంది. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రానికి వెళ్లిన ప్రజాశక్తితో సూపరుజర్ హరిత మాట్లాడుతూ ఎస్ఎస్ఏ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఇందులో అంగన్వాడీ చిన్నారులను కేంద్రానికి రప్పించే విధంగా ప్రత్యేకంగా ఆటలు, పాటలు కృత్యాలు తయారుచేసి అంగన్‌వాడీ టీచర్లకు ఇస్తామని చార్టులు తయారుచేసి వాటిని కేంద్రాల్లో ప్రదర్శించి విద్యార్థులకు తెలపాలన్నారు. వారి నుండి సమాధానాలు తెలుసుకునే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు.

చౌడేపల్లిలో

క్రైం న్యూస్

నాటు సారా కలిగిన వ్యక్తిపై కేసు

40 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి-చౌడేపల్లి: మండలంలోని దిగువపల్లి పంచాయతీ పక్షిరాజు పురంలో నాటు సారా కలిగిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అతని నుంచి 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం మేరకు..జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని దిగువపల్లి పంచాయతీ పక్షిరాజుపురంలో దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన నక్కల అంజి పొలంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో నాటు సారా తయారుచేసి అమ్మేందుకు సిద్ధంగా ఉంచిన అతనిపై కేసు నమోదు చేసి నాలుగు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు. ఈ దాడుల్లో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానానికి సహకారం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండల పరిధిలోని మల్లప్ప కొండపై జరుగు అన్నదాన కార్యక్రమానికి కుప్పం బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్రావిడ కూడలిలోని మల్లప్ప కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శనానికి శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తారని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి తమ వంతు సాయంగా 70 వేల రూపాయలు విలువ చేసే వంట సామగ్రిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టరు సునీల్ రాజ్, ప్రిన్సిపల్ సుధాకరబాబు, లయన్స్ క్లబ్ అడ్వైసర్ డా. ఎ.మహేష్ పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్‌లపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు: బెట్టింగ్ యాప్ లలో పెట్టుబడి పెట్టి గేమ్స్ ఆడితే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీనివాసులు హెచ్చరించారు. స్థానిక బాయ్స్ గవర్నమెంట్ హై స్కూల్‌లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ వల్ల కలిగే నష్టాలను యువతకు వివరించారు. ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ ఛైర్మన్ మాదేశ్ మాట్లాడుతూ.. పెరుగుతున్న క్రైమ్ రేట్ ను తగ్గించడానికి తమ సంస్థ నిత్యం ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, పాఠశాల హెచ్‌ఎం వసుంధర, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, పుంగనూరు నియోజకవర్గం అధ్యక్షులు అన్సర్ బాష, పుంగనూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు జాఫర్ బాషా, పుంగనూరు నియోజకవర్గ మీడియా ఆఫీసర్ జబీబుల్లా, పలమనేరు నియోజకవర్గం మీడియా ఆఫీసర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా మొగిలీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం:

మండల పరిధిలోని మొగిలి గ్రామ పంచాయతీలో శ్రీ కామాక్షి సమేత మొగిలిశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం ధ్వజారోహణ వైభవంగా నిర్వహించారు.ఈ ధ్వజారోహణ కార్యక్రమానికి గోమతి స్పిన్నర్ యాజమాన్యం ఉభయదారులుగా వ్యవహరించారు.అనంతరం రాత్రి మండల కరుణిగర సంగం ఆధ్వర్యంలో హంస వాహన సేవను నిర్వహించారు.హంస వాహనంపై మొగిలేశ్వరుడు భక్తులకు కనువిందు చేశాడు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్‌లో 'విజయం' విజయకేతనం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: జేఎన్టీయూ ప్రకటించిన ఇంజనీరింగ్ మొదటి సెమిస్టరు ఫలితాలలో విజయం ఇన్‌స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ విద్యార్థులు మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన ఫలితాలు సాధించి ముందు వరుసలో నిలిచారని విజయం విద్యాసంస్థల అధినేత డాక్టరు ఎం. తేజమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు కోర్సులు వారీగా ఏ ఐ అండ్ డి ఎస్ పి లో మౌనిక శ్రీ 911 , దుర్గా శ్రీ 903 , హెూసిక 903, మార్కులు సాధించగా సి ఎస్ ఈ విభాగం లో సాగర్ నరేంద్ర 910, తేజశ్వరి 902, మార్కులు సాధించగా, ఈ సి ఈ విభాగంలో జయదేవ్ 874 మార్కులు సాధించి, ఆరంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి తమ కళాశాలలో పాటించే విద్య ప్రమాణాలు నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం కారణం అని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో విజయం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డా. ఎం. శైలజ మూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.గోపి విద్యార్థులను అభినందించారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE: PUTTUR

I.A.NO. 249 OF 2024, O.S.No.107 OF 2024

Between:
1.Y. Kumari and another ...Petitioners/ Plaintiffs
And:
1.Y.Chiranjeevi and 7 Others ...Respondents/ Defendants

NOTICE TO THE RESPONDENT NO.7 BY WAY OF PAPER PUBLICATION

To (R7) Smt.N.R.Santhakumar,
S/o.Robert, Hindu, aged about 48 years. House wife, residing at Devaragudipalli Village, Develampeta Post, Vedurukuppam Mandal, Chittoor dist., A.P.

Please take notice that the above suit filed against the Respondent No.7 for partition over the plaint schedule mentioned properties by the Plaintiffs and also filed a petition in I.A.No.249/2024 for temporary injunction same is posted to 24-04-2025 for your appearance. If you have got any objections you may appear before this Hon'ble Court, Puttur at 10.30 A.M. on 24-04-2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

**Sri GALI RAMESH, B.Com., B.L.,
Advocate, Puttur.**

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE PUTTUR

O.S.No. 107 OF 2024

Between:
1.Y.Kumari and another ...Plaintiffs
And:
1.Y.Chiranjeevi and 7 others ...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT No.7 BY WAY OF PAPER PUBLICATION

To (D7) Smt.N.R.Santhakumar,
S/o. Robert, Hindu, aged about 48 years,
House wife, residing at Devaragudipalli Village,
Develampeta Post,
Vedurukuppam Mandal,
Chittoor dist., A.P.

Please take summons that the above suit filed against the Defendant No.7 filed by the plaintiffs for partition over the plaint schedule mentioned properties and same is posted to 24-04-2025 for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M on 24-04-2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.

**Sri GALI RAMESH, B.Com., B.L.,
Advocate, Puttur.**

IN THE COURT OF THE ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE: PUTTUR

O.S.No. 266 OF 2024

Between:
P. Mohanamma ... Plaintiff
And:
K.Vijaya @ K. Vijayamma ... Defendant

SUIT SUMMONS TO THE DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

To
K.Vijaya @ K. Vijayamma,
W/o.K. Ramaiah,
Hindu, aged about 52 years, House wife,
R/at D.No. 1-56, Rajulaveedhi Street,
R.K.V.B. Peta Village,
Karvetinagaram Mandal,
Chittoor Dist., A.P.,

Please take summons that the above suit filed against the Defendant filed by the plaintiff for recovery of pronote debt and same is posted to 18-03-2025 for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M on 18-03-2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.

**Sri M.Ravi Kumar, B.L.,
Kum.S.Nadiya, B.Com., LL.B.,
Advocates, Puttur.**